నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
22 జనవరి 2025
పేజీలు 8




# ఒకే ఒక్క పరీక్ష... లక్షన్నర కొలువులు !

**టీసీఎస్ ఐయాన్ ఎన్‌క్యూటీ-2025**

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఐయాన్ నేషనల్ క్వాలిఫైర్ టెస్ట్ (ఎన్‌క్యూటీ).

**ఎవరు అర్హులు?**

- ఏ స్ట్రీమ్‌లోనైనా డిగ్రీ/ఇంజినీరింగ్ ఉత్తీర్ణులు లేదా ప్రస్తుతం ప్రీ ఫైనల్/ఫైనల్ ఇయర్ పరీక్షలు రాస్తున్నవారు లేదా 2020-26 మధ్య డిగ్రీ/బీటెక్ ఉత్తీర్ణులు. పీజీ విద్యార్థులు (ఏ స్ట్రీమ్‌కు చెందిన వారైనా), రెండేండ్లకు మించకుండా పని అనుభవం కలిగిన వారు సైతం ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు.

**వయస్సు:** 17-30 ఏండ్ల మధ్య ఉండాలి.

## పరీక్ష విధానం

- ఈ టెస్ట్‌లో ఎంట్రీ లెవల్ జాబ్స్‌కు కంపెనీలు అభ్యర్థి నుంచి ఆశించే సంబంధించి కాగ్నిటివ్ ఎబిలిటీస్‌ను ఈ ఎన్‌క్యూటీలో పరీక్షిస్తారు.
- ఈ పరీక్షలో ప్రతి అభ్యర్థి ప్రతిభను గుర్తించే విధంగా పరీక్ష విధానం ఉంటుంది.
- అభ్యర్థులు ఆయా అంశాల్లో తమ నాలెడ్జ్‌ను నిరూపించుకోవడానికి ఈ పరీక్షను నిర్వహిస్తున్నారు. దీనిలో కాగ్నిటివ్ స్కిల్స్, సైకోమెట్రిక్ టెస్ట్, ఐటీ ఇండస్ట్రీ, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండస్ట్రీ, ఐటీ ప్రోగ్రామింగ్, అకౌంటెంట్, ఎంఎల్, ఏఐ తదితర అంశాలున్నాయి.
- ఈ పరీక్షలో అభ్యర్థి జనరల్ ఎబిలిటీస్, వెర్బల్, న్యూమరికల్, రీజనింగ్ ఎబిలిటీస్‌ను పరీక్షిస్తారు. వీటన్నింటిని నార్మలైజ్డ్ ఎన్‌క్యూటీ స్కోర్ ఇస్తారు. ఏటా ఇండస్ట్రీ అవసరాలకు తగ్గట్టుగా పరీక్షలో ప్రమాణాలను పెంచుతుమని టీసీఎస్ ప్రకటించింది.
- ఈ పరీక్షలో వచ్చిన స్కోర్‌కు రెండేండ్ల వ్యాలిడిటీ ఉంటుంది.

## ఏయే రంగాలు?

- 23+ ఇండస్ట్రీలు.. ఐటీ, బీఎఫ్ఎస్ఐ, ఎఫ్ఎంసీజీ, ఎడ్యుటెక్, మ్యానుఫ్యాక్చరింగ్, ఫార్మా తదితర కంపెనీల్లో రిక్రూట్‌మెంట్‌కు సింగిల్ విండో పరీక్షగా ఎన్‌క్యూటీని పరిగణిస్తున్నారు.

**ఏయే జాబ్స్?**

- సుమారు 20కి పైగా ఐటీ రోల్స్ అంటే.. సాఫ్ట్‌వేర్ డెవలపర్స్, ఫుల్‌స్టాక్ డెవలపర్స్, క్లౌడ్ ఇంజినీర్స్ తదితరాలు.
- 150+ నాన్ ఐటీ రోల్స్ అవి.. సేల్స్ ఎగ్జిక్యూటివ్, బిజినెస్ అనలిస్ట్, హెచ్‌ఆర్ స్పెషలిస్ట్ తదితరాలు




**ఫ్రెషర్స్‌కు టీసీఎస్ గుడ్ న్యూస్.. ఒకే ఒక్క పరీక్ష రాస్తే చాలు. దేశంలోని ప్రముఖ ఐటీ, నాన్ ఐటీ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది. సుమారు మూడువేల కార్పొరేట్ కంపెనీలు, 23కు పైగా ఇండస్ట్రీలు, 20కి పైగా ఐటీ రోల్స్, 150+ నాన్ ఐటీ జాబ్స్ అన్నీ ఒక పరీక్షతోనే. వీటన్నింటి సమాహారమే టీసీఎస్ ఎన్‌క్యూటీ-2025. ఆ వివరాలు సంక్షిప్తంగా...**

## ఉద్యోగం కల్పించే కంపెనీలు, ప్యాకేజీ

- టీసీఎస్, టీవీఎస్ మోటార్స్, జియో, ఏషియన్ పెయింట్స్, అప్‌గ్రాడ్, హెచ్‌డీఎఫ్‌సీ సేల్స్, వేదాంతు, స్టార్‌టెక్, శుభమ్, వైట్‌హ్యాట్ జూనియర్, టైటాన్, ఫ్యూచర్ జనరాలీ, టీమ్‌లీజ్, జినాన్‌స్టాక్‌తో సహా 3000కు పైగా ఐటీ, నాన్ ఐటీ కంపెనీల్లో సుమారు 1.6 లక్షల ఉద్యోగావకాశాలు ఉన్నాయి.
- ఉద్యోగాన్ని బట్టి గరిష్ఠంగా 19 లక్షల వరకు ప్యాకేజీ పొందవచ్చు.

**ఎంపిక ఎలా ?**

- ఎన్‌క్యూటీలో వచ్చిన స్కోర్ ఆధారంగా ఆయా కంపెనీలకు దరఖాస్తు చేసుకుంటే కేవలం ఇంటర్వ్యూలు నిర్వహించి తుది ఎంపిక చేపడతాయి.
- TCS iON NQT- Cognitiveను జనరల్ ఎబిలిటీ టెస్ట్ అంటారు. దీనిలో వెర్బల్ ఎబిలిటీ, రీజనింగ్ ఎబిలిటీ, న్యూమరికల్ ఎబిలిటీ అంశాలను పరీక్షిస్తారు.

**నోట్:** జాబ్ రోల్‌ను అనుసరించి ఆయా అంశాలపై ఎన్‌క్యూటీలో ఐటీ, బీఎఫ్ఎస్ఐ, కాగ్నిటివ్ పరీక్షలు నిర్వహిస్తారు.

- ఈ పరీక్ష ప్రతి 2-4 వారాల మధ్య నిర్వహిస్తారు. టీసీఎస్ ఐయాన్ ఆథరైజ్డ్ సెంటర్లలో ఈ పరీక్ష నిర్వహిస్తారు.
- పరీక్షను కేవలం ఇంగ్లిష్‌లో మాత్రమే నిర్వహిస్తారు.
- పరీక్షలో నెగెటివ్ మార్కింగ్ విధానం లేదు.

**నోట్:** స్కోర్ మెరుగుపర్చుకోవడానికి పరీక్షను ఎన్నిసార్లయినా రాయవచ్చు. అభ్యర్థి సాధించిన ఉత్తమ స్కోర్‌నే పరిగణనలోకి తీసుకుంటారు.

- పరీక్షలో కటాఫ్ మార్కులు ఏమీ ఉండవు.
- ఈ పరీక్షలో అక్రమాలకు పాల్పడిన అభ్యర్థులకు ఏడాదిపాటు పరీక్ష రాసేందుకు అనుమతించరు.

**ముఖ్యతేదీలు**

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** ఫిబ్రవరి 13
**పరీక్ష తేదీ:** ఫిబ్రవరి 26
**వెబ్‌సైట్:** www.tcsion.com/hub/national-qualifier-test

February 13

కేశవపంతుల వేంకటేశ్వరశర్మ